

నేడు
శ్రీశైల భ్రమరాంబ
మినీ సినిమా
థియేటర్
ప్రారంభం

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

ఆగష్టు : 29 గురువారం సంపుటి : 28 సంచిక : 206

# ఎన్నికల నిధులు మెక్కేశారోచ్..!

- భోజనాల పేరిట భోంచేశారు
- షామియానా ల పేరిట సర్దుకున్నారు
- ఎన్నికల సమయంలో ప్రతి అధికారి చేతివాటం




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్టు28): నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రెండు కోట్ల పైచిలుకు నిధులు సగానికి సగం కాదు పూర్తిస్థాయిలో అధికారుల కోసం అయింది.విడుదలైన నిధులు ఎవరికి వారే యమునా తీరే అన్న రీతిలో నిధులను పంపకాలు చేసుకున్నారు.కొందరు అధికారులు అయితే మాత్రం విడుదలైన ప్రతి రూపాయి పనులుచేయకుండానే సంబంధిత వారితో కుమ్మక్కై నకిలీ బిల్లులతో నియోజకవర్గం పడుతున్నాయి.మరికొందరు అధికారులు అయితే మాత్రం ఒక అడుగు ముందుకు వేసి వారు బాధ్యతలు నిర్వహించకుండా కూడా గత అధికారులు ఉన్న సమయంలో తాము బాధ్యతలు నిర్వహించామని పెద్ద మొత్తంలో నిధులను డ్రా చేసుకొని పక్కాగా పక్కకు వెళ్లి ఉన్నారు. వివరాలకు గత ప్రభుత్వంలో ఎన్నికల సమయంలో ఎన్నికలకు సంబంధించి రెండు కోట్లపై చిలుకు నిధులు మంజూరై ఉన్నాయి. ఆ నిధులకు లెక్కలు లేవు. వాటిని కేవలం భోజనాలు షామియానాల పేరిట ఖర్చు చేయవలసి ఉంది. వీటిని ఆసరాగా చేసుకుని రెవెన్యూ అధికారులు తమ పాలు కలిపి ఉన్నారు.విడుదలైన నిధులను ఎవరికి వారు తమ సొంత అవసరాలకు వినియోగించు కోవడంతో పాటు ఎక్కడికక్కడ డ్రా చేసుకొని ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి ఉన్నారు.కొందరు అధికారులు అయితే మాత్రం అడుగు ముందుకు వేసి విడుదలైన నిధులను డ్రా చేసుకున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. విడుదలైన నిధులు లెక్కలు లేకపోవడంతో రెవెన్యూ అధికారులు పనులు చేయకుండానే నకిలీ బిల్లులతో మీకు సగం మాకు సగం అంటూ నగదు డ్రా చేసుకొని వారికి ఏమి ఇవ్వకుండా వెళ్లారనే వార్తలు వినిపిస్తున్నాయి.గతంలో బాధ్యులుగా ఉన్న ఒక తహసిల్దార్ న్యాయబద్ధంగా బాధ్యతలు నిర్వహించి తన సమయంలో సక్రమంగా బిల్లులు వసూలు చేసి ఉన్నారు.కానీ తదనంతరం ఆ తహసిల్దార్ ప్రమాదవశాత్తు ఇబ్బందులు పడటంతో బాధ్యతలు స్వీకరించిన క్రింది స్థాయి ఉద్యోగులు ఒకరు పాతిక లక్షలు డ్రా చేసి ఉన్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన మరో మండలం నుండి బాధ్యతలు చేపట్టిన మరో తహసిల్దార్ అప్పనంగా ఇటువంటి పనులు నిర్వహించకుండానే ఎన్నికల అనంతరం నిధులు అధికంగా ఉండడంతో 29 లక్షలను డ్రా చేశారు. అది కూడా కేవలం భోజనాలను ఏర్పాటు చేశామని షామియానాలో మంజూరు చేశామంటూ వారి వద్ద నుండి నకిలీ బిల్లులు పొంది మరి నిధులు డ్రా చేసుకుంటు తో పాటు వారికి ఇవ్వవలసిన నగదు ఇవ్వకుండా బదిలీ అయ్యారు. ఈ విషయమై సమాచారం అడిగిన ఏ ఒక్కరికి స్థానిక రెవెన్యూ అధికారులు ఎలక్షన్ నిధుల ఖర్చులు విషయమై సమాచారం ఇవ్వకపోవడం విశేషం. మొత్తం మీద నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ఖర్చుల వివరాలు పూర్తిస్థాయిలో రెవెన్యూ అధికారుల వశమై ఉన్నాయి. గతంలో బాధ్యులుగా ఉన్న ఒక అధికారి తదనంతరం బాధ్యతలు స్వీకరించిన

2లో

## పలువురు ఎమ్మెల్యేల పై సీఎం చంద్రబాబు సీరియస్

– కేబినెట్లో సీఎం కీలక వ్యాఖ్యలు

అగ్ని న్యూస్,అమరావతి(ఆగష్టు 28) : ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేల ప్రవర్తనతో ఇన్నాళ్లూ నిర్మించుకున్న మంచిపేరు దెబ్బతింటోంది అని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.పేపర్ల నిండా వారు చేస్తున్న పొరపాట్లను ప్రస్తావిస్తూ వార్తలు వస్తున్నాయి అని అన్నారు.దీనివల్ల అందరికీచెడ్డపేరు వస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రులు కూడా జాగ్రత్తగా ఉండాలి అని సూచించారు.మీ జిల్లాలోని ఎమ్మెల్యేలు, నేతలను మీరే గైడ్ చేయాలని,ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మంత్రుల ది, ఎమ్మెల్యేల ది అని సిఎం చంద్రబాబు నాయుడు క్లారిటీ ఇచ్చారు.



## కళ్యాణ మంటపం ప్రారంభోత్సవంలో టీజీ వెంకటేష్,,అన్నా రాంబాబు



అగ్ని న్యూస్,కాణిపాకం ( ఆగష్టు 28) : ప్రముఖ క్షేత్రం కాణిపాకం లో మాజీ ఎంపీ, బీజేపీ నాయకులు, కర్నూలు కు చెందిన టీజీ వెంకటేష్, ప్రకాశం జిల్లా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్

2లో

## నేడు శ్రీశైల భ్రమరాంబ మినీ సినిమా థియేటర్ ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల(ఆగస్టు 28): మండల కేంద్రము దోర్నాల లో నేడు శ్రీశైల భ్రమరాంబ సినిమా థియేటర్ ప్రారంభోత్సవం జరుగుతుంది అని ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ వి. హర గోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మన్నె రవీంద్ర పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఎన్నికల నిధులు మెక్కేశారోచ్..!

**మొదటి పేజీ తరువాయి**

మరొక అధికారి పూర్తిస్థాయిలో ఎన్నికల నిధులను దిగమింగి ఉన్నారు. జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలనినియోజకవర్గ ప్రజానీకం కోరుతున్నారు. నియోజకవర్గ ఎన్నికల నిధులలో అవకతవకలు జరిగి ఉన్నాయని సాక్షాత్తు ఒక అధికారిని తమ అనుకూలులతో సమాచారం చేపట్టి ఉండాలంటే ఏమేర అవకతవకలు జరిగి ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. పూర్తి స్థాయిలో రెవెన్యూ అధికారులు ఎన్నికల నిధులను దిగమింగి ఉన్నారు. జిల్లా అధికారులు స్పందించాలని నియోజకవర్గ ప్రజానీకం కోరుతున్నారు.

## కళ్యాణ మంటపం ప్రారంభోత్సవంలో టీజీ వెంకటేష్,,అన్నా రాంబాబు

**మొదటి పేజీ తరువాయి**



పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు లు భేటీ అయ్యారు. స్థానికంగా శ్రీ అన్నపూర్ణా సత్రంలో వాసవి మాత విగ్రహం ప్రతిష్ట,లక్ష్మీ వెంకటేష్ అన్నపూర్ణ భోజనశాల కళ్యాణ మంటపం ప్రారంభోత్సవంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో తాళ్లాయపాలెం శివ స్వామి, వాసవి సత్రాల కార్యదర్శి దేవకి వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ సత్రం కోశాధికారి గోళ్ళ బాబు తదితరులు పాల్గొన్నారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## కె.కొత్తపల్లి సర్పంచ్ పై ఎంపీడీవో కి ఫిర్యాదు



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 28): మండలంలోని కే .కొత్తపల్లి గ్రామ పంచాయతీ ఇన్చార్జి సర్పంచ్ మట్టం వెంకటేశ్వర్లు పై గ్రామ వార్డు మెంబర్ లు ఇరువురు ఎంపీడీవో తోట చందన కు ఫిర్యాదు చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, గ్రామ ఎన్ ఆర్ ఈ జి ఎస్ గ్రామ సభలలో తీర్మానం, గ్రామ అభివృద్ధికి వస్తున్న నిధులు గ్రామాన్ని అభివృద్ధి చేయుటలో ఇన్చార్జి సర్పంచ్ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యుల ఆమోదం లేకుండా ఏకపక్షంగా నిర్ణయాలు  తీసుకున్నారని వారు తెలిపారు.

## గ్రామాల్లో సైబర్ నేరాలపై అవగాహన అవసరం




అగ్నిన్యూస్,కంభం(ఆగస్టు28): సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని కంభం ఎస్సై బి.నరసింహా రావు అన్నారు. బుధవారం యర్రబాలెం, లింగాపురం గ్రామాల్లోని ప్రజలతో మమేకమై ఎస్సై నరసింహా రావు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించ కూడదన్నారు సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## గొలమరి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కుందూరు ఫ్యామిలీ



అగ్ని న్యూస్,మార్కాపురం(ఆగష్టు 28) : స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్ నందు బుధవారం జరిగిన మాజీ సొసైటీ ప్రెసిడెంట్ గొలమారి బాల కాశిరెడ్డి మనవరాలి వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు కుందూరు కొండారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కేపీ కొండారెడ్డి,ఆయన సతీమణి సుబ్బమ్మ, వారి కుమారుడు మార్కాపురం తాజా మాజీ ఎమ్మెల్యే,గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కుందూరు నాగార్జున రెడ్డి,వారి సతీమణి కల్పన లు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సాగు చేసిన ప్రతీ పంటను ఇ-పంట క్రింద నమోదు చేయించుకోవాలి



### - ఏ.డీ.ఏ బాలాజీ నాయక్

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు28): మండలంలోని కోలభీమునిపాడు, కొత్తపల్లి, బిరుదులనరవ, రామచంద్రాపురం గ్రామాల యందు మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు డీ.బాలాజీ నాయక్ క్షేత్రపర్యటన చేసారు. ఈ క్షేత్రపర్యటనలో భాగంగా ఆయన రైతులు సాగు చేసిన పంటలను సందర్శించి, రైతులకు ప్రస్తుతం ఖరీఫ్ లో సాగుచేసిన పంటలకు సంబంధించిన సస్యరక్షణ చర్యలకు సంబంధించిన సలహాలు సూచనలు తెలియజేశారు.రైతులు సాగు చేసిన ప్రతీ పంటను, ఈ-పంట యాప్ నందు నమోదు చేయాలని రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేశారు. అలానే రైతులు కూడా సాగుచేసిన పంటలను ఆర్.యస్.కె సిబ్బందిని సంప్రదించి నమోదు చేపించుకోవాలని ఆయన తెలిపారు. యం. ఆర్. ఓ చిరంజీవి రామచంద్రాపురం గ్రామంలోని యల్.పీ నంబర్స్ యొక్క సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, ఆ గ్రామంలో కూడా రైతులు సాగుచేసిన పంటలను ఈ పంట క్రింద నమోదు చేయమని అక్కడి ఆర్.యస్.కె సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, కోలభీమునిపాడు, రామచంద్రాపురం, బిరుదులనరవ రైతుసేవా కేంద్రం సిబ్బంది సంధ్యా, ఖైరున్ బీ, శివ శంకర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

## పంటలకు ఇ- పంట నమోదు చేయండి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్టు28):మండలంలోని మొగుళ్ళపల్లి, వాదంపల్లి, వీరభద్రపురం గ్రామాల రైతు సేవా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి కె.వి శేషారెడ్డి సందర్శించారు. గ్రామాల్లో ఉండే విఏఏ , వీహెచ్ఏ,వీఆర్వోలు తప్పనిసరిగా ప్రతి ఒక్క రైతు పొలం దగ్గరికి వెళ్లి రైతుల సాగు చేస్తున్న పంటలను ఈ పంట యాప్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు. అదేవిధంగా సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఇలా పంట నమోదు చేయించు కోవడం వల్ల ఏవైనా పంట నష్టాలు సంభవించినప్పుడు లేదా పంటల భీమా వర్తించునకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.వి శేషారెడ్డి, ఏఈఓ మాల్యాద్రి రెడ్డి , వి ఏ ఏలు వివేక్ ,జాషువ, రమేష్, మొగలపల్లె సర్వేయర్ రాజు నాయక్ పాల్గొన్నారు.

## హక్కుల కోసం నిరంతరం పోరాడాలి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్టు28): వికలాంగులు తమ హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య పిలుపు నిచ్చారు. బుధవారం యర్రగొండపాలెంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వి హెచ్ పి ఎస్ 18 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట డివైడర్ మీద వి హెచ్ పి ఎస్ జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి. పెద్ద పాలంకయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వికలాంగులు తమ హక్కుల కోసం పోరాటం చేసినప్పుడే సమస్యలు పరిస్కారం అవుతాయని వికలాంగులందరూ ఐకమత్యం తో పోరాడాలని పిలుపు నిచ్చారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటైన వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏర్పడి 17సంవత్సరాలు పూర్తి చేసుకుని నేడు 18 వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. కృష్ణ మాదిగ నాయకత్వంలో తాము చేసిన పోరాటానికి కూటమి ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ 6 వేలు సాధించుకున్నా మన్నారు.2016 వికలాంగుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. వికలాంగులకు ప్రభుత్వ బంజరు భూములు, పక్కా గృహాలు, అంత్యోదయ రేషన్ కార్డులు అందజేయాలని కోరారు. కార్యక్రమం లో విహెచ్ పిఎస్ నియోజకవర్గ కార్యదర్శి కే. కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు కొత్తపల్లి. కిషోర్ వి హెచ్ పి ఎస్ నాయకులు ఆవుల శ్రీను, నాసర్ వలి, నాగయ్య, హుస్సేన్, కురంగి శ్రీను డి. హుస్సేన్, మస్తాన్ బాబు, తదితరులు పాల్గొన్నారు అనంతరం కేక్ కట్ చేసి వికలాంగులకు పంచడం జరిగింది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# సెప్టెంబర్ 2 నుండి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



## - పార్టీ అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి

అగ్నిన్యూస్,పెద్దదోర్నాల(ఆగస్ట్ 28):మండలంలో శివసదనంలో దోర్నాల మండలం భాజపా అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ రెండో తేదీ నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం పున: ప్రారంభ మవుతుందని దోర్నాల మండలం 42 బూతుల కమిటీ సభ్యులతో ప్రతి బూతు నుండి 200 సభ్యత్వాలు చేసే విధంగా తిసభ్య కమిటీ వేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ మల్లారెడ్డి,మైనారిటీ మోర్చా స్టేట్ కౌన్సిల్ మెంబర్ సయ్యద్ ఖాసింపీర, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అల్లు రెడ్డి, ఉపాధ్యక్షులు రామలక్ష్మిరెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పుప్పాల గాలయ్య, నాయకులు కుడుముల అంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య శాఖ లో ఉద్యోగుల బదిలీలు వాయిదా వేయాలని నిరసన




అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 28): వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయ సిబ్బంది ఉద్యోగుల బదిలీలను వాయిదా వేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ మార్కాపురం సహాయ కమిషనర్ కార్యాలయం ఉద్యోగులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో వాణిజ్య పన్నుల శాఖలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరిపించి ఆ శాఖ ఉన్నతాధికారుల అవినీతిపై ఏసీబీ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు అంతేగాక ప్రాంతీయ కార్యాలయాలను రద్దు చేయాలని రాజ్యాంగ వ్యతిరేకంగా రాష్ట్రపతి ఉత్తర్వులకు భిన్నంగా జరిగిన ఉద్యోగుల బదిలీలను కూడా రద్దు చేయాలని వాణిజ్య పన్నుల శాఖ పునర్వ్యవస్థీకరణ పేరుతో జరిగిన అరాచకం విధ్వంసం పై దర్యాప్తు చేయాలని కోరారు. వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ కార్యాలయంలో గత ఐదు సంవత్సరాల లో జరిగిన అక్రమాల పై దర్యాప్తు చేయాలని వాణిజ్య పన్నుల శాఖలో అధికారాల వికేంద్రీకరణ ను తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. అంతేగాక జీఎస్టీఓ లకు చట్టబద్ధ అధికారాలు కల్పించాలని కోరారు. సర్కిల్స్ వ్యవస్థను బలహీన పరిచే చర్యలను వ్యతిరేకిస్తున్నామని సెంట్రల్ రిజిస్ట్రేషన్ యూనిట్ను రద్దుచేసి రీజనల్ ఆఫీసులను రద్దుచేసి అప్పటివరకు బదిలీలు వాయిదా వేయాలని ఉద్యోగుల బదిలీలపై శాశ్వత విధానం రూపొందించాలని వారు కోరారు. గత ప్రభుత్వ బలవంతపు బదిలీలను సరిదిద్దే వరకు బదిలీలను వాయిదా వేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్లకార్డుల ద్వారా నిరసన తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డి శ్రీనివాసరావు వాణిజ్య పన్నుల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సుధాకర్ యాదవ్ కు మదర్ థెరిసా సేవారత్న జాతీయ అవార్డు




అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు28):నియోజకవర్గం కేంద్రంగా అమ్మ ఫౌండేషన్ నెలకొల్పి వినూత్నమైన సేవా కార్యక్రమాలతో ముందుకు కొనసాగుతూ నిరుపేద ప్రజల కోసం మెగా మెడికల్ క్యాంప్, తల్లితండ్రి లేని విద్యార్థులకు వికలాంగులకు,గర్భిణీ మహిళలకు,వృద్దులకు రక్తదానం,వితంతువులకు,కార్మికులకు ,అనాథలకు,వన్యప్రాణులకు పలు సేవా సహాయ అన్నదాన కార్యక్రమాలు చేస్తూ అమ్మఫౌండేషన్ కోశాధికారి సుధాకర్ యాదవ్ గుర్తింపు పొందారు. విజయవాడలోని మదర్ సర్వీస్ సొసైటీ సేవా సంస్థ మల్లాడి ప్రసాద్ రావు జర్నలిస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కర్ణాటక, ఒరిస్సా,తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని వివిధ స్వచ్ఛంద సేవాసంస్థలను గుర్తించి వారికి విజయవాడలో హనుమంతరాయ గ్రంథాలయం డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు కళావేదిక నందు అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమంలో సినీ నిర్మాతలు ప్రముఖ రాజకీయ నాయకుల చేతుల మీదుగా సుధాకర్ యాదవ్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలు గుర్తించి తనకు మదర్ థెరిసా జాతీయ అవార్డు 2024 అందించటం సంతోషకరంగా ఉందని గతంలో తాను నిర్వహించిన పలు సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తుగా మహాత్మా గాంధీ రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా పురస్కారం , రక్తబందు సేవా పురస్కారం , డాక్టర్ అబ్దుల్ కలాం , సర్దార్ వల్లభాయ్ పటేల్ , బెస్ట్ జర్నలిస్టు నేషనల్ అవార్డ్ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డ్ మొదలగు జాతీయ అవార్డులను అందుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ పేరుపేరునా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతూ ఈ అవార్డ్స్ వారికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. తనకి అవార్డు అందజేసిన మదర్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లాది ప్రసాద్ జర్నలిస్ట్ , సినీ నిర్మాత రాణి , హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ చైర్మన్ దాసు , మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి , శ్రీనివాస్ , సంజయ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మున్ముందు ఈ అవార్డు పొందిన బాధ్యతతో ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతానని సుధాకర్ యాదవ్ తెలిపారు.

# మహిళాభివృద్ధి కోసం రుణాలు మంజూరు



అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్టు28): మండలంలోని తుమ్మల చెరువు గ్రామంలో 2019 - 2020 సంవత్సరంలో చిరు వ్యాపారాలు చేసుకునే మహిళా సంఘ సభ్యులకు ఎస్ వి ఈ పి ద్వారా రుణాలను మంజూరు చేయించి వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించారు. వారు తీసుకున్న రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని చేపట్టబడిన వ్యాపారాలు ద్వారా వారికి వచ్చిన ఆదాయాల గురించి అడిగి తెలుసుకుని ఎన్ ఆర్ ఎల్ యం టీం వారు వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల ఏపిఎం గోపాలకృష్ణారెడ్డి తర్లుపాడు ఏపీఎం డి.పిచ్చయ్య, మార్కాపురం క్లస్టర్ లీగల్ కోఆర్డినేటర్ కే నాగభూషణం, ఎన్ఆర్ఎల్ఎం బృంద సభ్యులు సి. జగదీష్, వెంకట్ ప్రతి లబ్ధిదారుని కుటుంబ వివరాలు వివిధ మార్గాల ద్వారా వారు సంపాదిస్తున్న ఆదాయ వివరాలు చేపట్టిన కార్యక్రమం ద్వారా వారు పొందిన లబ్ధి వివరాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా వారికి తెలిసిన పథకాల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. తీసుకున్న రుణాలు సక్రమంగా ఉపయోగించుకున్నందుకు ఎన్ ఆర్ ఎల్ యం నుండి వచ్చిన బృంద సభ్యులు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ సంఘ అధ్యక్షురాలు వివో ఏలు కరిష్మా, ఉమామహేశ్వరి, సిఆర్పి చంద్రకళ లబ్ధిదారులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకొండి




నిర్మాణాలు పూర్తి అయితే బిల్స్ రెడి.. హౌసింగ్ ఎ.ఇ జి.వెంకటరెడ్డి

అగ్ని న్యూస్, పొదిలి ( ఆగష్టు 28): పొదిలి పిచ్చిరెడ్డి తోట సమీపంలో పేదల గృహనిర్మాణ లేఅవుట్ (జగనన్న కాలని) నందు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకొవాలని గృహనిర్మాణ శాఖ ఎఇ జి.వెంకటరెడ్డి కోరారు.గృహనిర్మాణానికి అవసరమైన మెటీరియల్ సిద్దంగా ఉందని స్వంతగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టే వారు త్వరగా పూర్తి చేస్తే బిల్లులు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.ఈ గృహ నిర్మాణాలే కాక 2014 నుంచి 2019 లో పెండింగ్ లో ఉన్న బిల్లులు కుడా చెల్లించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని అందుకోసం ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆ లేఅవుట్ లో మొత్తం 1558 ఇండ్లు మంజూరు కాగా అందులో జెఎన్ఆర్ కన్ స్ట్రక్షన్ 1092 మంది గృహనిర్మాణాలుచేపతుండగా మిగతవారు 466 సొంతగా నిర్మాణం చేపడుతున్నారని అందులో ఇప్పటికి 169 గృహలు పూర్తి అయ్యాయని మిగత వారు కుడా త్వరగా పూర్తి చేసుకొవాలని ఆయన కొరారు.లబ్దిదారులకు ఎటువంటి సందేహాలున్న కార్యాలయం వచ్చి సందేహ నివృత్తి చేసుకొవచ్చని తెలియజేసారు.

# చిట్యాల వారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఆగష్టు 28) : హైదరాబాద్ లో యర్రగొండపాలెం మండలం అమాని గుడిపాడు గ్రామ వైసీపీ నాయకులు చిట్యాల వెంకటేశ్వరరెడ్డి కుమార్తె వివాహం నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో యర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించారుఎమ్మెల్యే తో పాటు పలువురు నాయకులు వివాహవేడుకల్లో పాల్గొన్నారు.



## డాక్టర్ ఏలూరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

# బీజేపీ ఏపి చీఫ్



అగ్ని న్యూస్,విజయవాడ(ఆగష్టు 28) :విజయవాడ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం నందు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్ర రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో సమావేశం సందర్భంగా ఏలూరి రామచంద్ర రెడ్డి పుట్టినరోజు విషయం తెలుసుకున్న ఆమె ఏలూరి ని దగ్గరకు పిలిపించుకుని, పుష్పగుచ్చం అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు, డాక్టర్ ఏలూరి రామచంద్ర రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు ఇవే!



అగ్ని న్యూస్, అమరావతి (ఆగస్టు 28)బీ రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేయాలని,పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.ప్రస్తుతం పనులు చేస్తున్న గుత్తేదారు సంస్థనే కొనసాగించేందుకు అంగీకారం తెలిపింది.ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో రద్దుకు తీర్మానం చేసి,సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ఏపీ క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. మున్సిపాలిటీల్లో 269 పోస్టుల భర్తీకి క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.త్వరలోనే వీటి భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.పౌరసరఫరాల శాఖకు సంబంధించి 2,771 కొత్త రేషన్ షాపుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అటు ఎక్సైజ్, సచివాలయాల పునర్వ్యవస్థీకరణ, ఎండీయు వాహనాల రద్దు సహా పలు అంశాల పై సమావేశంలో ఆమోదం తెలిపింది.



# అలా బిగించారు... ఇలా కాలిపోయింది..!



అగ్ని న్యూస్, గిద్దలూరు (ఆగస్టు 28):రాచర్ల మండలంలోని అంకిరెడ్డిపల్లిలో లోకిరెడ్డి వెంకటరెడ్డి,కొత్తకోట గంగయ్య పొలంలో ఆరు రోజుల క్రితం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోగా ఏఈ, లైన్మెన్ లు తిరిగి మంగళవారం సాయంత్రం గిద్దలూరు విద్యుత్ శాఖ కార్యాలయం లో రిపేర్ చేసిన ట్రాన్స్ ఫార్మర్ ను బిగించారని రైతులు తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటలకు విద్యుత్ సరఫరా ఇవ్వగానే ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయిందని విద్యుత్ సిబ్బంది చెబుతున్నారు. ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులు లో తేడా జరిగిందో, మరో సమస్య ఉందో కానీ ఆలా పెట్టగానే ఇలా కాలిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిధిలో రెండు మోటార్ల కింద ఐదు ఎకరాల పంట ఎండు తోంది.రవాణా చార్జీలు రైతుల పైనే వేస్తుండటంతో రైతులు ఆర్థిక పరంగా ఇబ్బందులు పడుతున్నారు.ఒకవైపు పంట నష్టం మరో వైపు రవాణా ట్రాన్స్ పోర్ట్, లేబర్ చార్జీల మోత మొగుతోంది.అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్స్ మరమ్మతులు సక్రమంగా చేసి రైతు పొలాల్లో అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్ ఫార్మర్స్ రవాణా ఖర్చులు అధికారులే భరించేలా చూడాలని రైతులు విద్యుత్ శాఖ అధికారులకు కోరుతున్నారు.

# కస్తూరిబా విద్యార్థి మృతి




అగ్ని న్యూస్, గిద్దలూరు (ఆగష్టు 28): రాచర్ల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న బాలిక మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అందిన సమాచారం మేరకు అర్ధవీడు మండలం రంగాపురం గ్రామానికి చెందిన బాలిక రాచర్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతుంది.ఇటీవల ఆ బాలిక కొన్ని కారణల వల్ల వారి స్వగ్రామం వెళ్లింది. స్వగ్రామానికి వెళ్లిన బాలిక ఆదివారం మృతి చెందింది.బాలిక మృతి చెందిన విషయం బయటకు పోక్కకుండా వారి తల్లిదండ్రులు హడావుడిగా అదే రోజు వెంటనే అంతక్రియలు పూర్తి చేశారు. బాలిక మృతి చెందిన వెంటనే అంతక్రియలు పూర్తి చేయవలసిన అవసరం ఏముందని బాలిక మృతి పట్ల గ్రామంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం.




## రూ.263 భోజనం ఇవ్వలేక పోయారు...రూ.35 వేలు జరిమానా కట్టాల్సి వచ్చింది





**- రైల్వే ప్రయాణికునికి నష్టపరిహారం చెల్లించాలన్న వినియోగదారుల కమిషన్**

(అగ్ని ప్రతినిధి, శ్రీకాకుళం)శ్రీకాకుళం నగరానికి చెందిన రామ్మోహన్ రావు ఈ ఏడాది జనవరిలో విజయవాడ వెళ్లేందుకు ప్రశాంతి ఎక్స్ ప్రెస్ లో టికెట్ రిజర్వేషన్ చేసుకున్నారు.రైల్వేకేటరింగ్ ద్వారా విశాఖలో ఆహారం తీసుకునేందుకు ఆన్లైన్లో రూ.263 చెల్లించారు. కాని వారు ఆహారాన్ని అందించలేదు. దీంతో బాధితుడు జిల్లా వినియోగదారుల కమిషన్ ను ఆశ్రయించగా బాధితుడికి నష్ట పరిహారంగా రూ.25 వేలు, ఖర్చులకు రూ. 10వేలు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించారు.



## టీడీపీలో చేరాలంటే దిమ్మ తిరిగే షరతులు

అగ్ని న్యూస్, అమరావతి (ఆగష్టు 28) : వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు టీడీపీలో చేరాలని అనుకుంటున్నారా? అలాంటి వారికి ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు పలు షరతులు విధించారు. పార్టీలోకి ఎవరు వచ్చినా పదవులకు రాజీనామా చేసి రావాలని సూచించారు.వచ్చే వారి వ్యక్తిత్వం ఆధారంగానే టీడీపీలో చేర్చుకుంటామని, రాజకీయాల్లో విలువలు పాటించాలని పేర్కొన్నారు. కాగా, వైసీపీకి రాజీమానా చేసిన నేతలంతా టీడీపీలోకి వెళ్లాలని యోచిస్తున్న విషయం తెలిసిందే.



## కాశీనాయన ఆశ్రమం లో పూజలు చేసిన సీనియర్ మాజీ ఎమ్మెల్యే కేపీ

అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఆగస్టు 28) : మార్కాపురం ప్రాంత సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి, మండలం లోని దేవరాజు గట్టు కాశీ నాయన ఆశ్రమం లో పూజలు నిర్వహించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఇటీవల మంచి ఆరోగ్యం పొందారు. దీంతో ఆయన మార్కాపురం సమీపంలోని దేవరాజుగట్టు లో ఉన్న శ్రీ కాశీ నాయనఆశ్రమం లో పూజలు నిర్వహించారు. కొండారెడ్డి తిరిగి జనం మద్యకు రావడం తో ఆయన అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)